17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 27 డిసెంబర్ 2023 : పేజీలు 8

# కెసిఆర్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి

**ప్రతి కార్యకర్తకు ఋణపడి ఉంటా ▸▸ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎన్నో విజయాలు సాధించింది అని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో వివేకానంద నగర్, కూకట్పల్లి (పార్ట్), ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్ల పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్లు రోజాదేవి రంగరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాస రావు బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటనాని అన్నారు. నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్, కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు,



నాయకులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు మ అభిమానులకు ,కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలియచేసారు. మిగతా 2లో

# ప్రజా పాలనలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃఈనెల 28వ తేదినుంచి ప్రారంభం అవుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు,అందుకు తగ్గ ఏర్పాట్లను చేపట్టేందుకు తీసుకోవల్సిన ప్రత్యేక జాగ్రత్తల గురించి మంగళవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధ్యక్షతన సికింద్రాబాద్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ జోన్ జోనల్ కమీషనర్,స్పెషల్ కమీషనర్,సర్కిల్ డి.ఎం.సి.లు పాల్గొన్నారు.



### ప్రజా పాలన నిర్వహణపై

# అవగాహన సమావేశం



నిజాంపేట్ మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో భాగంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ రామకృష్ణారావుతో కలిసి కార్పొరేటర్లతో, కో ఆప్షన్ సభ్యులతో, ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. మిగతా 2లో

# రైతు బజార్ ప్రాంతంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**▸▸ త్వరలోనే కాలనీల వాసులు, వ్యాపారులతో సమావేశం ▸▸ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం పరిధిలోని రైతు బజార్ ప్రాంతంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, త్వరలోనే కాలనీల వాసులు, రైతు బజార్ వద్ద ఉన్న వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి తగిన సూచనలు, సలహాలు తీసుకుంటామని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. వనస్థలిపురం కమలానగర్ కాలనీ వాసులు మంగళవారం ఏర్పాటు చే సుకున్న సమావేశానికి కాలనీ వాసుల కోరిక మేరకు ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వనస్థలిపురం రైతు బజార్ వద్ద ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుందని, అట్టి ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి కలగించాలని కాలనీ వాసులు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి మాట్లాడుతూ రైతు బజార్ వద్ద వ్యాపారం చేసుకునే వారిని, కాలనీ వాసులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేస్తానని తద్వారా సమస్య పరిష్కారానికి కృషి చే స్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో హయత్ నగర్ మాజీ కార్పోరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అద్యక్షులు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, సింగిరెడ్డి మల్లీశ్వరీరెడ్డి, వనస్థలిపురం తూర్పు కాలనీల జెఎసిఅధ్యక్షులు దీపావళి శ్రావణ్‌కుమార్, కమలానగర్ కాలనీ అధ్యక్షులు జక్కిడి రాజ్‌కిరణ్‌రెడ్డి, నాయకులు మిట్టికంటి సత్తిరెడ్డి, కాలనీ జనరల్ సెక్రటరీ సుబ్బారావు, సభ్యులు టి.వి. రావు, భరత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన నిర్వహణపై అవగాహన సమావేశం





**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్రంలో అర్హులైన, నిజమైన లబ్ధిదారులకు దశల వారీగా, నిర్ణీత కాల వ్యవధిలో సామాజిక భద్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీలను నెరవేర్చడం వంటివి అదే విధంగా ఇట్టి పథకాలకు సంబంధించిన ధరకాస్తుల స్వీకరణల కొరకు ప్రతీ డివిజన్ నందు అధికారులు, సిబ్బందితో ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి...** బీఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని అన్నారు. ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని అన్నారు . ప్రతి ఒక్కరం కష్టపడి బీఆర్ఎస్ పార్టీ ని బలోపేతం చేద్దాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మొన్న జరిగిన ఎన్నికల్లో నా విజయం కోసం ప్రతీ కార్యకర్త తానే అభ్యర్థి అనుకోని పని చేశారు అని తెలిపారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. కొత్త ప్రభుత్వానికి కొంత టైం ఇద్దాం వాళ్ళిచ్చిన హామీల అమలు లో విఫలం అయితే ప్రజా గొంతుక అవుదామని అన్నారు. మన నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీసేందుకు కొందరు ప్రయత్నిస్తుంటారు .. మనం ధైర్యం కోల్పోవద్దు అని తెలిపారు. కేసీఆర్ దమ్మున్న నాయకుడు కనుకే తెలంగాణ వచ్చింది కార్యకర్తలకే ఈ విజయం అంకితం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కొవిడ్ -జెన్1 తేలికపాటి లక్షణాలతో కూడినది దీన్నిచూసి భయపడాల్సిన అవసరంలేదు

### సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃకొవిడ్–జెఎన్1 తేలికపాటి లక్షణాలతో కూడినదని,ఇది చాలా తేలికపాటిదని దీన్నిచూసి భయపడాల్సిన అవసరంలేదని, ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో కొవిడ్ కారణంగా ఓ పేషంట్ చనిపోయాడంటూ మీడియాలో వార్తలు రావడం ఎంతో దురదృష్టకరమని,ఇది సరియైంది కాదని, తమ ఆసుపత్రికి నిత్యం వివిధ వ్యాధులబారినపడి చేరుతుంటారని,చేరిన వారిని పరీక్ష నిర్వహించగా కొవిడ్ పాజిటివ్ వచ్చిందని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా. బి. నాగేందర్ మాట్లాడుతూ పాతబస్తీ దూద్‌బౌలికి చెందిన మహ్మద్ సుభాన్ (60) తీవ్రమైన ఏడమ జఠరిక పనిచేయకపోవడంతో,టైప్–2 శ్వాసకోశ వైఫల్యంతో సిఓపిడి తీవ్రమైన ఆవిర్భావానికి సంబంధించిన మెడికల్ ఏమర్జెన్సీతో ఆక్యూట్ మెడికల్ కేర్‌లో చేరారని ఆయన చెప్పారు. కొవిడ్‌కు యాధృ చ్ఛికంగా జరిగిన పరీక్షలో రోగికి పాజిటివ్ వచ్చిందని,ఈనెల 24వ తేదిన తీవ్రమైన గుండె గుండె వైఫల్యం కారణంగా గడువు ముగిసిందని, కొవిడ్ వ్యాధి కారణంగా ఏమాత్రంకాదని ఆయన పేర్కొన్నారు. ఉస్మానియా ఆసుపత్రిలో ప్రస్తుతం 3మంది రోగులు ఐసోలేషన వార్డులో వివిధ వైద్య అత్యవసర పరిస్థితుల్లో అడ్మిట్ అయ్యారని,కొవిడ్ పాజిటివ్‌గా గుర్తించామని,ముగ్గురు రోగులు నిలకడగానే ఉన్నారని ఆయన తెలిపారు. రోగులను ఇతర వైద్య అత్యవసర పరిస్థితుల్లో అడ్మిట్ చేయాలని,యాధృచ్ఛికంగా కొవిడ్‌కు పాజిటివ్‌గా గుర్తించబడినందున వారిని ఓంటరిగా ఉంచి అవసరమైన అన్ని వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు డా. బి. నాగేందర్ పేర్కొన్నారు.

# తెలంగాణ ఆర్ట్ సొసైటీ ఆవిర్భావం

**-సృజనాత్మకతకు వేదిక -అట్టడుగు స్థాయిలో ఉన్న ఆర్టిస్టులను ఆదుకుంటాం**

**-ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తాం -యదూ ఆర్ట్స్ అధినేత మోహన్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా తెలంగాణ ఆర్ట్ సొసైటీ ఆవిర్భవించింది. ఈ సంస్థను ఆవిర్భవిస్తున్నట్లు ప్రముఖ ఆర్టిస్ట్ మోహన్ (యదు ఆర్ట్స్) తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభి స్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టిస్ట్ లు హాజరవుతారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడవ ప్రభుత్వం (కాంగ్రెస్) అధికారంలోకి రావడం అభినందనీయం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డి కి అభినందనలు. సామాజిక స్పృహ గల విద్యార్థిగా ప్రారంభమైన రేవంత్ రెడ్డి గారి జీవన పయనం ఆర్టిస్టుగా కొనసాగిన జెడ్పిటిసిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలుపొంది పీసీసీ అధ్యక్షునిగా నియమితులై అనతి కాలంలోనే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. రేవంత్ రెడ్డి గారి పనితీరును గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించింది. రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం పట్ల యావన్మంది ఆర్టిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే ఆర్టిస్ట్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కీలక భూమిక పోషించే కళాకారుడు ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అని చెప్పక తప్పదు. సమాజానికి మరింత సేవలందించాలన్న సదుద్దేశంతో రాష్ట్రంలో నూతనంగా తెలంగాణ ఆర్ట్ సొసైటీని ప్రారంభిస్తున్నాం. ఈ ముఖ్యమైన సందర్భంగా మన రాష్ట్రంలోని ప్రతిభావంతులైన చిత్రకారులు, కార్టూనిస్టులు, డిజైనర్లు మరియు ఇతర సృజనాత్మక వ్యక్తుల కలయికను సూచిస్తుంది. కళల పట్ల తెలంగాణ ఆర్ట్ సొసైటీ అంకితభావం మరియు శక్తివంతమైన సృజనాత్మక సమాజాన్ని పెంపొందించడంలో నిబద్ధత, నీతి నిజాయితీగా నిజంగా స్ఫూర్తిదాయకం ముందుకు సాగుతాం. తెలంగాణ ఆర్ట్ సొసైటీ కళాత్మక వ్యక్తీకరణకు, ఆవిష్కరణకు మరియు సహకారానికి వెలుగుగా మారాలనేది మా సంస్థ(తెలంగాణ ఆర్ట్ సొసైటీ) ఆకాంక్ష. ఈ ఉత్తేజకరమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.

## హిందీనగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రజా పాలనకు సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించిన బల్దియా సర్కిల్ -14 డి.ఎం.సి. బాలయ్య




సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃకాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలవద్దకు తీసుకెళ్ళేందుకుగాను చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను మంగళవారం గోషామహల్ నియోజకవర్గం బల్దియా డి.ఎం.సి. బాలయ్య ఆధ్వర్యంలో పలువురు అధికార సిబ్బంది గోషామహల్‌లోని హిందీనగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తు ఫారాల పంపిణీ స్వీకరణ ప్రక్రియ ఈనెల 28వ తేదినుంచి ప్రారంభం అవుతుందని, ప్రతి నియోజకవర్గానికి ఓ నోడల్ అధికారిని నియమించడం జరిగిందని టి.పి.సి.సి.మాజీ ఓబిసి సెల్ కార్యదర్శి బద్దం సతీష్‌గౌడ్ తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు తమవంతు సహకారం సంబంధిత అధికారులకు అందజేయడం జరుగుతుందని, అందుకుగాను గోషామహల్ నియోజకవర్గంకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రత్యేకంగా గోషామహల్ సర్కిల్ డి.ఎం.సి. బాలయ్యనుకల్సి తమవంతు పూర్తి మద్ధతును ప్రకటించడం జరిగిందన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో ఆరు గ్యారంటీ పథకాలైన మహాలక్ష్మి,గృహ జ్యోతి, చేయూత,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు తమవంతు పూర్తి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సుభాష్,బద్రీ, రాధాకృష్ణ,నాగేష్,శ్రీనివాస్,సత్యంగౌడ్,సాధిక్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరె మైసమ్మకు మొక్కు చెల్లించిన ఎమ్మెల్యే దానం నాగేందర్

**కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులను సత్కరించిన దానం నాగేందర్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తన ఇష్ట దైవం , ఆరాధ్య దైవమైన బండ్లగూడ కు చెందిన ఆరే మైసమ్మకు బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్ మొక్కు చెల్లించారు. మంగళవారం జరిగిన ఈ వేడుకల్లో తన నియోజకవర్గంలోనీ హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులను శాలువతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులు దానం నాగేందర్ కు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామికి సంబంధించిన ప్రసాదం, డైరీ ని అమ్మవారి సన్నిధిలో అందజేశారు. ఎమ్మెల్యేగా గెలిస్తే అమ్మవారి సన్నిధికి తన కుటుంబ సభ్యులైన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి వస్తానని మైసమ్మ తల్లికి మొక్కానని ఈ సందర్భంగా తెలిపారు. భక్తుల కోరికలను తీర్చే మైసమ్మ తల్లి ,తన కోరికను తీర్చినందుకు .. ఆనందంగా అమ్మవారి సన్నిధికి వచ్చి తన మొక్కును చెల్లించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నె స్వాములతో అయ్యప్ప మహా పడిపూజ

## బాలాపూర్ అయ్యప్ప సేవా సమితి అయ్యప్ప పూజలు

బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 26); బాలాపూర్ కన్నె స్వాములతో అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు.బాలాపూర్ అయ్యప్ప సేవాసమితి గురు స్వాముల ఆధ్వర్యంలో మంగళవారం కన్నె స్వాములతో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వంగేటి ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్ గౌడ్, వెంకటాచారి, గోపాల్ యాదవ్, వినోద్ రెడ్డి, జగన్ రెడ్డి, శీను, హరికిషన్, సదానంద రెడ్డి, సీతారాం రెడ్డి, ఆనంద్, చిరంజీవి, శివారెడ్డి, నరసింహారెడ్డి, మండల పూజా కార్యక్రమం నిర్వహించిన టేకుల శశిధర్ రెడ్డి, కొండల్ రెడ్డి అరవింద్ రెడ్డి, ప్రణయ్ రెడ్డి, శ్రీకాంత్, బాలాపూర్ సేవాసమితి సన్ని ధాన స్వాములు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జానపద వైద్యానికి జాతీయ కేంద్రంగా అభివృద్ధి చేయబడుతుంది: సర్బానంద సోనోవాల్

23 

సోమాజిగూడ/మేజర్ న్యూస్: నిరంతర కృషితో ఈశాన్య దేశపు జానపద వైద్య పరాక్రమం దెబ్బతింటుందిజానపద ఔషధం అరుణాచల్ ప్రదేశ్‌లో సోవా రిగ్పా కోసం ఒక కేంద్రం ఏర్పాటు చేయబడుతుంది: సర్బానంద సోనోవాల్‌కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాలు మరియు ఆయుష్ మంత్రి, సర్బానంద సోనోవాల్ మరియు అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెర్మా ఖరీదా ఇక్కడ ఆయుర్వేద మరియు జానపద ఔషధాల పరిశోధన యొక్క ఈశాన్య కోస్టిట్యూట్‌లో కెపాకాలీ విస్తరణకు శంకుస్థాపన చేశారు. టాడ్కీ. మొత్తం 253 కోట్ల పెట్టుబడితో, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృ ఎద్ధి చేయనున్నారు అని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాలు మరియు ఆయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, జానపద మేడిచే వేలాది సంవత్సరాలుగా మానవాళికి వైద్యం చేసే గొప్ప వారసత్వాన్ని కలిగి ఉందని అన్నారు. తరతరాలుగా మన సమాజాలు తమ జీవితాలను సుసంపన్నం చేసుకోవడానికి ఇది ఒక చేయి. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ దార్శనిక నాయకత్వానికి లిండర్, మన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి నకిలీ సోన్నే అనే సాంప్రదాయ వైద్యాన్ని వునరుద్ధరించడానికి చిత్తశుద్ధి గల ప్రయత్నం జరిగింది. లాం మరియు సుసంపన్నమైన అనుభవాన్ని ప్రజలకు అందించండి, ఈ ప్రయత్నానికి అనుబంధంగా, మోడీ ప్రభుత్వం నార్త్ ఈస్టర్న్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద మరియు ఫోక్ మెడిసిన్ రీసెర్చ్ లో అదనపు మౌలిక సదుపాయాలకు పెట్టుబడి పెట్టింది, ఇది ఉత్ప్రేరకంగా పనిచేసే సామర్థ్యాన్ని పెంచుతుంది. ప్రాంతం నుండి ఆయుర్వేదం మరియు జానపద వైద్యంలో దాని పరిశోధన మరియు బలోపేతం చేయడానికి. సోవా ర్జ్ఞ కొత్త కేంద్రం వ్ఖుంద్ని మీతో పంచుకోవ్డానికి కూడా నేను సంతోషిస్తున్నానుత్వరలో అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రారంభించండి ఇన్‌స్టిట్యూట్ శాస్త్రీయంగా డాక్యుమెంట్ రికార్డ్, పరిశోధన మరియు ఇన్‌స్టిట్యూట్‌ను విస్తరించడం ద్వారా ఈశాన్య జానపద ఔషధాలను వోబ్డేట్ చేయడానికి కూడా పని చేస్తోంది. అకాడెర్నిక్ బిల్డిను కూడా ఉంది. బార్‌లు మరియు అర్ట్స స్టూడిమిట్ కోసం బోస్టల్స్, సిబ్బంది వసతి కల్పించాలి. 70 మంది బాలురు ఇన్‌స్టిట్యూట్ నుండి 20 మంది బాలురు మరియు 70 మంది బాలికలకు నోడేట్ చేశారు. ఆయుర్వేదంలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులో నాణ్యతను అందించడం కోసం ఆయుర్వేద కళాశాలను ప్రారంభించేందుకు మౌలిక సదుపాయాలను అభివృఎద్ధి చేసేందుకు ఈ పెట్టుబడి ఉపయోగపడుతుంది

# ఏఐ యుగంలో పరిశోధన, ప్రచురణ సవాళ్లు, అవకాశాలు పై అంతర్జాతీయ వర్క్‌షాప్ నిర్వహిస్తోన్న కెఎల్‌హెచ్ క్యాంపస్



హైదరాబాద్, మేజర్ న్యూస్: కెఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్ ఏఐ యుగంలో పరిశోధన, ప్రచురణ సవాళ్లు, అవకాశాలు పై అంతర్జాతీయ వర్క్‌షాప్‌ని నిర్వహిస్తోంది. డిసెంబర్ 19 నుండి డిసెంబర్ 23, 2023 వరకు భారతదేశంలోని కేప్ కొమోరిన్ ట్రస్ట్ భాగస్వామ్యంతో కెఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్‌లోని ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ వర్చువల్‌గా వర్క్‌షాప్ ను నిర్వహిస్తోంది. ఈ వర్క్‌షాప్ పండితులు, విద్యావేత్తలు మరియు పరిశ్రమ నివుణులు పాల్గొనడానికి ఒక వేదికను అందిస్తుంది. కృఎత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో పరిశోధన, ప్రచురణకు సంబంధించిన అవకాశాలు, సవాళ్ల గురించి చర్చలు జరపడానికి అవకాశమూ అందిస్తుంది. వర్క్‌షాప్ యొక్క ప్రాథమిక లక్ష్యం, సదస్సులో పాల్గొ నేవారిలో సమగ్ర అవగాహనను పెంపొందించడం, ఈ విభిన్న సమూహాల మధ్య అర్థవంతమైన సంభాషణ మరియు జ్ఞానాన్ని పంచుకోవడం.కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థ సారధి వర్మ మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ వర్క్‌షాప్ మా విద్యార్థులు, అధ్యాపకులు, పాల్గొనేవారికి జాతీయ, ప్రపంచ రంగాలలో అవకాశాలను అన్వేషించడానికి అవసరమైన సాధనాలతో సన్నద్ధం చేయడంలో గొప్ప వాగ్దానాన్ని కలిగి ఉంది. ఈ వర్క్‌షాప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సంబంధిత సరిహద్దుల యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యత, గోప్యతను రక్షించడం, పటిష్టమైన భద్రతా చర్యలను అమలు చేయడం మరియు పరిశోధన అవకాశాలను మరియు కొత్త పోకడలను అన్వేషించడంపై దృఎష్టి పెడుతుంది. రచనా సంఘంలో ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుందని అన్నారు.

# అలరించిన 'శ్రీనాథుడు'నాటకం...



గుమ్మడి గోపాలకృష్ణ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది .సత్యసాయి కళానికేతన్ (హైదరాబాద్) శ్రీనాథుడు పద్యనాటకాన్ని ప్రదర్శించారు. ఆకెళ్ళ రచనకు గుమ్మడి గోపాలకృష్ణ దర్శకత్వం వహించారు. కూచిభొట్ల ఆనంద్-ప్రౌఢ దేవరాయలు,గుమ్మడి గోపాలకృష్ణ-శ్రీనాథుడు పాత్రలో ప్రతిభ చూపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, డా.మండలి బుద్ధప్రసాద్, చెన్నూరి ఆంజనేయరెడ్డి, డా.కే.కృష్ణయ్య, ప్రొ.డా.మల్సూరివెంకటరావు, అరవా రామకృష్ణ అతిథులుగా పాల్గొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల పేద, వృద్ధ కళాకారులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.1ల క్ష ఆర్థిక సహాయం అందించారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని హెచ్ బీ కాలనీ ఫేజ్-2 శ్రీ నాగ పోచమ్మ దేవాలయం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు ఆవిష్కరించారు. . మొదట అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వుల్లూరు సదానందం, సెక్రటరీ వంజరి ప్రవీణ్, కోశాధికారి కొండా పరశురామ్, కాలనీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, డీ.రాజు, సాయి పవన్, వీరా రెడ్డి, రాజిరెడ్డి, విజయలక్ష్మి, సంతోషి, లక్ష్మీ, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, శేఖర్ గౌడ్ సలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్‌న్యూస్ :

# ఓటమి పాలైన నైతిక విజయం బిజెపిదే...

బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 26); భారతీయ జనతా పార్టీ ఓటమిపాలైన మహేశ్వరం నియోజకవర్గంలో నైతిక విజయం భారతీయ జనతా పార్టీ దేనని మాజీ సింగిల్ విండో చైర్మన్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ సమీపంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి విలేకరులకు ఒక పత్రిక ప్రకటన మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో అత్యధిక ఓట్లు వచ్చిన నియోజకవర్గం ఏది అని ఎవరినైనా అడిగితే ముందుగా చెప్పేది మహేశ్వరం నియోజకవర్గం అని అన్నారు.

# వెంగళరావునగర్‌లో కన్నుల పండువగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ ప్రధాన ర హదారిలో ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదీనంలోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణ ంలో మంగళవారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం అత్యంత భక్తి ప్రపత్తుల మధ్య కన్నుల పండువగా జరిగింది. ఈ సామూహిక వ్రత కార్యక్రమంలో కాలనీతోపాటు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, స్వామి వారిని పూజించి తరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నిమ్స్ సూపరిండెంట్ నిమ్మ సత్యనారాయణ ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రోగుల బాగోగులు గురించి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో బైరి నవీన్ గౌడ్, కొండల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాప్రా,మేజర్‌న్యూస్ :

# ఈనెల 28 నుండి ప్రజా పాలన కార్యక్రమం

## మీర్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వాణి రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 26); మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈనెల 28వ తేదీ నుండి వచ్చే నెల జనవరి ఆరో తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమం ఉంటుందని కమిషనర్ వాణి రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతి డివిజన్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజా పాలన కార్యక్రమ సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లో మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, గృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, చేయూత పథకం ప్రజలకు సంబంధించిన సమస్యలను వార్డు సభలలో అందజేసి లబ్ధి పొందాలని మీర్ పేట్ మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరింపబడునని పట్టణ నివాసం ప్రజలకు ఆమె తెలిపారు.

# ఎన్జీఓస్ కాలనీలో ఘనంగా ప్రారంభమైన ప్రవచన సప్తాహం







వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం వారు తెలంగాణ రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య సహాయ సహకారంతో ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ చంద్రకళా వేదికపై రెండవ రోజు సప్తాహం కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో వేద ప్రచారకులు, హిందూ ధర్మ ప్రచారకులు ఆచార్య వాసుదేవ, వారి కుటుంబ సభ్యులు, ప్రఖ్యాత వాస్తు నిపుణులు, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు పెంటపాటి కృష్ణాదిశేషు, కొప్పోలు జగన్నాధరావు, జడ్జి క్రిష్ణమూర్తి, శ్రీ రాములు, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి తదితర భక్తులు పాల్గొని ప్రవచన కర్త సుగ్గున శ్రీ రాములు చే సుందర కాండ ప్రవచనం ద్వారా ప్రవచన సప్తాహం ప్రారంభమయినట్లు నిర్వాహకులు, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు.



కుషాయిగూడ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ వాకిటి శ్రీనివాస్ రెడ్డి, భూపతి వెంకటేష్ గుప్తా, చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు ఎంపల్లి పద్మారెడ్డి, నాయకులు గంప కృఎష్ణ, సారా అనిల్ ముదిరాజ్, పనగట్ల చక్రపాణి గౌడ్, చిత్తుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



కాప్రా,మేజర్‌న్యూస్ : మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో వెంకటేశ్వరనగర్ షిరిడీ సాయిబాబా దేవాలయం షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకల్లో మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరినీ ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం అన్నదానకార్యక్రమంను ప్రారంభించారు. . ఉదయం కాగడ హారతి నిర్వహించి అనంతరం శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, ధుని పూజ మరియు గురు చరిత్ర పారాయణం చేశారు. ఈ సందర్భంగా సంస్థాన్ ట్రస్ట్ వారు దాదాపుగా 2000 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంకాలం స్వామీ వారి సేవా పల్లకీ ఉంటుందని తెలిపారు. సంస్థాన్ ఛైర్మన్ బండారి రాజిరెడ్డి సంస్థాన్ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా కె.నాదం చారి సెక్రటరీ గా పివిజీ రాజారావు, కోశాధికారిగా పి.వీరభద్రరావు లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, ట్రస్ట్ అధ్యక్షులు బేతి పాండు, సెక్రటరీ వసంతరావు, వీరభద్రరావు, శ్రీపతి, పివిజి.రాజారావు, నాదం చారి, తన్నీరు మాలద్రి, రమాదేవి, నాగయ్య, విఠల్, సురేష్ గౌడ్, భరత్ సింగ్, సుబ్బలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 28 నుంచి ఆరు గ్యారంటీల అమలుకై ప్రజా పాలన కార్యక్రమం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల అమలు చేయుటకై ఈనెల 28 వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిపిసిసి ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీభవన్ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యేలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీలను త్వరలోనే కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. గత పది సంవత్సరాల రాష్ట్రాన్ని పాలించిన బి ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని అన్నారు.

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే విజయాన్ని కవితా పుటతో అభిమానం చాటుకున్న అభిమాని గోపి సింగ్ నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శ్రమ నీఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుంది' అన్న మాటని అక్షరసత్యం చేసిన అలుపెరుగని శ్రామికుడు నిరంతర పోరాట యోధు డు.ప్రతి నిమిషం ,ప్రజాసేవకే తపించే ఎల్బీనగర్ అభివృద్ధి దాత కెసిఆర్ కేటీఆర్ రాజన్న రాజ్యం రథసారధి ప్రజలందరి ఆప్తుడుఒక మనిషిని ఎన్ని విధాలా అణచివేయొచ్చో అన్ని విధాలా ప్రయత్నించారు.కానీ అతడు అధిగమించలేని శిఖరం,అలుపేలేని కెరటం అని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు.దుష్ట శక్తులన్నీ వలయంలా కారుమబ్బుల్లా నిన్ను కమ్మేస్తున్నానీ పయనం ఆగదూనీచిరునవ్వు చెదరదూసరికదా నీ తలకట్టైనా చెరగదు.ఉగ్రరాకాసులన్నీ కలిసి ఉప్పెనలా విరుచుకు పడాలని కాచుకు కుర్చున్నవాటికి తెలియదు మేము మా గుండెలు తెంచి, గుట్టగా పోసి నీకు గొడుగై పడతామనిఇచ్చిన మాట కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎన్ని కష్టాలు ఎదురైనా వాటిని చిరునవ్వుతో ఎదుర్కొంటూ సమర్థవంతంగా ఎల్బీనగర్ ప్రజలకు ముందుకు నడిపిస్తున్న జనహృదయ నేత మా సుధీర్ అన్న కు విజయ ఉత్సవ శుభాకాంక్షలు తెలువుకుంటున్న శ్రేయోభిలాషి అభిమానికేతావత్ అమల గోపి సింగ్ నాయక్ .

## ఘనంగా సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం




కాప్రా,మేజర్‌న్యూస్ :దేశంలో విభజన రాజకీయాలను సమర్థిస్తూ, ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచి పోషిస్తున్న బీజేపీని ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్. బోస్ పిలుపునిచ్చారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఐ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ ముందు ఏర్పాటు చేసిన జెండాను సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి ఎగురవేశారు. అదేవిధంగా ఈసీఐఎల్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ఎర్రజెండాను సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు ఎగురవేశారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్. బోస్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలను నిర్మించి విజయం సాధించి వాటి ప్రతిఫలాలను ప్రజలకు అందించడంలో సీపీఐ ఎనలేని కృషి చేసిందని వారు అన్నారు. సీపీఐ పార్టీ నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించిన ఘన చరిత్ర ఉన్నదని వారు ఉద్ఘాటించారు.కానీ దేశంలో నరేంద్రమోదీ ప్రభుత్వం విభజన రాజకీయాల చేస్తూ విపక్ష రాజకీయాల హక్కులను కాలరాస్తున్నాడని ధ్వజమెత్తారు. .దేశంలో చిన్న తరహా పరిశ్రమలకు సహాయం చేయని కారణంగా వేలాది పరిశ్రమలు మూతపడ్డాయని,వాటి కారణంగానే దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందని విమర్శించారు. అందుకే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని దేశ ప్రజలంతా ఇంటికి పంపే పనిలో నిమగ్నమయ్యారని వారు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి , సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు,ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ కాప్రా పట్టణ కార్యదర్శి జీ. లక్ష్మి నారాయణ, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నర్సింహా,నేతలు అశోక్, క్లైమేట్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ గురువు దత్తాత్రేయుని జయంతి వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : దత్తజయతి సందర్భంగా, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం వద్ద, కుత్బుల్లాపూర్ గ్రామ దత్త భక్తుల ఆధ్వర్యంలో మంగళవారం విశ్వ గురువు దత్తాత్రేయుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 132 జీడిమెట్ల డివిజన్ మాజీ కార్పొరేటర్ కూన పద్మ ప్రతాప్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నక్క ప్రకాష్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్ (కన్నా), కుంట వేణు, సుధాకర్, మాలగోని వెంకటేష్ గౌడ్, పోతరాజు మహేందర్ కుమార్, కుంట రాజు, కుంట వరలక్ష్మి, రాజ్ ఠాకూర్, మధు, కమలాకర్ గౌడ్, నార్ల కంటి శ్యామ్, మనోహర్ స్వామి, శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 'సంజన సోమ' ప్రతిభ....



సంజన సోమ నగర విద్యార్థిని ఎల్ఎస్ఈ ప్రోగ్రాంలో టాపర్‌గా నిలిచింది.మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఎకనామిక్స్,ఫైనాన్స్ అండ్ రియల్ ఎస్టేట్ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్(ఎల్ఎస్ఈ)లో టాపర్‌గా నిలిచింది.బంజారా హిల్స్ మెరిడియన్ స్కూల్లో చదువుకుంది.మెరిడియన్ స్కూల్ 10 ప్లస్ 2లో 12క్లాస్‌లో ఫైనాన్స్ ఒలంపియాడ్‌లో సౌత్ ఇండియా టాపర్‌గా నిలిచింది. వర్‌విక్ యూనివర్సిట ీ(యూకే,ఎకనామిక్స్ కోర్సు)లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసింది.ఎల్ఎస్ఈలో పీజీ కోసం చేరి టాపర్‌గానిలిచిం

## ఆడబిడ్డ చదువుకు ఆర్థిక సాయం అందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్త్రతయ కాలనీకి చెందిన లక్ష్మి దుర్గ అనే అమ్మాయి చదువుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ కాలేజ్ ఫిజు కట్టలేని పరిస్థితుల్లో ఉంది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న డివిజిన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శ్రీ షిరిడి సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ అమ్మాయికి 15000/- రూపాయలు ఆర్థిక సహాయ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసుదేవరావు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీర్వాదం తీసుకున్న మంత్రి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్: సోమాజిగూడ డివిజన్లోని దుర్గా నగర్ కాలనీ లో ఉన్న వెంకటేశ్వర స్వామి ,అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉన్న అయ్యప్ప స్వాముల కుటీరానికి ట్రాన్స్ పోర్ట్ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేసి అయ్యప్ప స్వాముల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సోమాజిగూడ డివిజన్ ప్రెసిడెంట్ నరికేల నరేష్ కుమార్ అయ్యప్ప టెంపుల్ జనరల్ సెక్రటరీ ప్రసాద్ గురుస్వామి కిషోర్ గురుస్వామి సతీష్ గురు స్వామి తది తరులు అందరు కలిసి పొన్నం ప్రభాకర్‌కి పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.

## నారాయణ పాఠశాలలో క్రిస్మస్ సంబరాలు





హైదరాబాద్ మేజర్ న్యూస్: ఏసుక్రీస్తు జన్మ దినాన్ని స్మరించుకుంటూ క్రిస్మస్ పండుగను జరుపుకుంటారు ప్రపంచం మొత్తం కూడా ఈ పండగ ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న జరుపుకోవడం ఆనవాయితీ ప్రతి పండగలాగే ఈ పండుగను కూడా దిల్సుఖ్ నగర్ లో ఉన్న నారాయణ పాఠశాల విద్యార్థులు అందరూ కలిసి కేకులు కట్ చేసి క్రిస్మస్ గీతాలు పాడుకుంటూ ఆనందంగా సంతోషంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి జి ఎం గోపాల్ రెడ్డి ఏజీఎం హేమంబర్ ఆర్ ఐ రవిప్రసాద్, కోఆర్డినేటర్స్ గాయత్రి శశి , స్వప్న, ప్రిన్సిపల్ అనిలేకుమార్, వైస్ ప్రిన్సిపల్స్ సౌమ్య, దుర్గావాని హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుందాం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసామాజిక సేవకులు, స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎల్బీనగర్ డిసిపి సాయి శ్రీ, సామాజిక సేవకులు, బిఎన్ రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత తెలిపారు. సమాజ హితం కోరుతు స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవకులు పేదలకు సంక్షేమానికి కృషి చేయాలని వారు కోరారు. వనస్థలిపురంలోని రెడీ టు

- ఆరోగ్యాలను కాపాడుకుందాం
- ఎల్బీనగర్ డిసిపి సాయిశ్రీ
- సామాజిక సేవకులు గద్దె విజయ్‌నేత

సర్వ్ ఫౌండేషన్ ఓల్డేజి హోమ్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వాహకుల కోరిక మేరకు డిసిపి సాయి శ్రీ, గద్దె విజయ్‌నేతలు హాజరై పేదల ఆరోగ్య సంరక్షణకు కామినేని ఆసుపత్రి వారి సహకారం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా హోమ్‌లో ఉన్న వృద్దులకు బిపి. షుగర్, సాధారణ పరీక్షలు నిర్వహించిన డా. తేజస్విని తగిన సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డిసిపి సాయి శ్రీతోపాటు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టిడిపి అధ్యక్షులు గద్దె విజయ్‌నేత, గ్లోబల్ విమెన్ రైట్స్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ డాక్టర్ మీర్యాంబాబు, డా. ఆర్. రామూర్తి, ఓల్డేజ్ హోమ్ నిర్వాహకులు పెది శంకర్, శివ నేత, ఉప్పల ఉపేందర్‌రెడ్డి, కార్పెంటర్ శ్రీను పాల్గొన్నారు.

# మలక్ పేట ట్రాఫిక్ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

హైదరాబాద్ మేజర్ న్యూస్ : మలక్ పేట ట్రాఫిక్ పోలీసుల తీరుపై వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మలక్ పేట ప్రధాన రహదారిపై నిత్యం హోటళ్లు.ఆసుపత్రులు.వాణిజ్య సంస్థలు ముందు యథేచ్ఛగా రోడ్లపై పార్కింగ్ లు చేస్తున్నా అటూ దిక్కుగా చూడని ట్రాఫిక్ పోలీసులు. సామాన్య జనాల వాహనాలకు చాలన్లు వేయడం పలు విమర్శలు తల్లేతున్నాయి. తాజాగా ఆధార్‌కార్డు సవరణ కోసం వచ్చిన వారితో ముసారాంబాగ్ సమీపంలో మీసేవ ఎదురుగా పార్క్ చేసిన వాహనాలను మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు.అక్కడ ఆధార్ కార్డు సవరణ కోసం ఉదయం నుంచి క్యూలో నిల్చున్నారు. ఇదే అదనుగా టాఫిక్ పోలీసులు తమ ప్రతాపం చూపారు. ఇదే స్ఫూర్తి మలక్ పేట ప్రధాన రోడ్లపై బడా వ్యాపారుల హోటళ్లు, పాన్ షావుల దగ్గర అక్రమ పార్కింగ్ ప్రదేశాలలో కూడ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతే కాకుండా సర్వీస్ రోడ్లు. ఫుట్ పాత్ లపై చిరు వ్యాపారులు వద్ద వసూళ్ల పై విచారణ చేపట్టాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.



# దాచుకున్న డబ్బుతో సేవా కార్యక్రమాలు

**- పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న నూనె అఖిల - చిన్న తనం నుంచే సామాజిక సేవా దృక్పథంతో మెలగాలి**



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : పుట్టిన రోజు వేడుకలకు ఖర్చు చేసే డబ్బుతో సేవా కార్యక్రమాన్ని చేపట్టింది అగ్రికల్చర్ మొదటి సంవత్సరం చదువుతున్న అఖిల నూనె. మంగళవారం ఖైరతాబాద్ లైబ్రరి చౌరస్తాలో నూనె అఖిల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరంతో పాటు పేదలకు ఉచితంగా దుప్పట్లు, మహిళలకు రుతుక్రమంలో వాడే ప్యాడ్స్ అందజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా తన పుట్టిన రోజున కేక్ కోసం ఇతర్రతా ఖర్చులు చేయకుండా ఆ మొత్తంతో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నానని, ఈ సంవత్సరం కూడా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ఉచిత హెల్త్ క్యాంప్‌తో పాటు పేదలకు దుప్పట్లు అందజేయడం సంతోషంగా ఉందని అఖిల తెలిపారు. వైద్యశిభిరంలో కంటి, డెంటల్, షుగర్, ఈఎన్‌టి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైఫాబాద్ టాఫిక్ ఏసీపీ రత్నం, నాంపల్లి (ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ ఆనంద్, చిక్కడపల్లి ఇన్స్‌స్పెక్టర్ వీరేశం, ఆబిడ్స్ ఎస్ఐ పొందురాజ్‌లతో పాటు మహేందర్‌బాబు, మహేష్‌యాదవ్, గజ్జల ఆనంద్, అజయ్, పూస అనిల్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్యశిభిరంలో 400 మంది పాల్గొన్నారు. ఉచిత వైద్య శిభిరానికి కేర్ హాస్పిటల్ సహకారం అందించినట్లు తెలిపారు.

# ఘనంగా సిపిఐ పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేశంలోని ప్రతి పౌరుడికి అధికారం కల్పించే భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి రాజ్యాంగ పరిషత్ డిమాండ్‌ను లేవనెత్తింది సిపిఐ యెనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99 వ వ్యవస్థాపక దినోత్సవం సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో హైదరాబాద్ జిల్లా కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి. చాడ వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఈ.టి. నరసింహ, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సిపిఐ సీనియర్ నాయకులూ పి. ప్రేమ్ పావని, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి. వెంకటేశం, సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి. స్టాలిన్, జిల్లా కార్యవర్గసభ్యులు జి. చంద్రమోహన్ గౌడ్, నిర్లేకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, ఏం. వెంకట్ స్వామి, షంషుద్దీన్, ఎండి. సలీమ్, పడాల నళిని, సలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర అగ్రగామిగా ఉందని, స్వాతంత్ర్య పోరాటంలో ఏ పాత్రలేని ఆర్ఎస్ఎస్, బీజేపీ లు నేడు భారత రాజ్యాంగం



మరియు ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. విభజన రాజకీయాలు, మతం పేరుతో దేశంలో విధ్వంసం సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. మోడీ పాలనలో రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువత, మహిళలు, దళితులు, అణగారిన వర్గాల వారు దాడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని రక్షించుకునే బాధ్యత కమ్యూనిస్టులపైనే ఉందని, వాటిని రక్షించుకునేందుకు దేశవ్యాప్తంగా బలమైన పోరాటాలు నిర్వహించాలని చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.

# జవహర్‌నగర్ షిరిడీ సాయినాథ్ ఆలయ నూతన సంవత్సరం

**క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ కృష్ణకాంత్ పార్కు వద్ద గల శ్రీ షిరిడీ సాయి ద్వారకామాయి ట్రస్ట్, శ్రీ సాయినాథ్ దేవాలయ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మంగ ళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి మాట్లాడుతూని యోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర (ఆంగ్ల సంవత్సరాది), సంక్రాంతి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ట్రస్ట్ సభ్యులు సి. బాలప్రకాష్, గోలి మల్లారెడ్డి, బరిగెల జ్ఞానేశ్వర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అపోలో స్కూల్ ఫుట్‌పాత్ ఆనుకొని ఇష్టానుసారంగా లిఫ్ట్ నిర్మాణం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ పరిధిలోని అంబర్ నగర్ అపోలో స్కూల్‌లో పార్కింగ్ స్థలాన్ని ఆనుకొని రోడ్డుపైనే లిఫ్ట్ నిర్మిస్తున్నారని స్థానికులకు అధికారులకు ఫిర్యాదు చేసారు. రెండు రోజులు సెలవు దినాలు కావడం తో నిర్మాణదారుడు ఇష్టానుసారంగా లిఫ్ట్‌ను నిర్మిస్తున్నాడు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా భారత కమ్యునిష్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హైదరాబాద్ మేజర్ న్యూస్ : 99వ భారత కమ్యునిష్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సింగరేణి కాలనీలో మహమూద్ డివిజన్ కార్యదర్శి అధ్యక్షతన సీపిఐ సీనియర్ నాయకులు ఆర్.శంకర్ నాయక్ గారు జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని,కార్మిక,కర్షక ,బడుగు,బలహీన ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.డివిజన్ లోని గుడిసెవాసులకు పట్టాలు వచ్చేవరకు సీపిఐ పోరాటం చేస్తుందని మహమూద్ అన్నారు.ఈ కార్యక్రమంలో సీపిఐ నాయకులు శాఖ కార్యదర్శి అంజయ్య,దశరత్ నాయక్,మహిళా నాయకురాలు సక్రీ బాయి,రేష్మ,రాజునాయక్,వెంకటేష్,సల్మాన్,తదితరులు పాల్గొన్నారు.






జూబ్లీ హిల్స్ డివిజన్ కమలాపురి కాలనీ, ఇందిరానగర్ ఎలీమ్ బీరాకా గాస్పల్ మినిస్ట్రీస్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి, ప్రార్థనలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ యాదవ్, బాబా గౌడ్ చర్చి పాస్టర్ అమ్మ పి ఇస్తేరు రాణి, బ్రదర్ పి శ్రీనివాస్ తో పాటు క్రిస్టియన్ సోదర సోదరీమణులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# చైల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌తో మీ పిల్లల భవిష్యత్తును సురక్షితం చేసుకోండి

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; పెరుగుతున్న జీవన వ్యయం ప్రతి ఇంటి ఆర్థిక స్థితిని గణనీయంగా ప్రభావితం చేస్తోన్న యుగంలో, తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్య, ఉజ్వల భవిష్యత్తును అందించడానికి ప్రయత్నిస్తున్నారు. విద్య , ఇతర అవసరాలకు సంబంధించి పెరుగుతున్న ఖర్చులు ఒకరి పిల్లల ఆర్థిక భవిష్యత్తును భద్రపరచడం గురించి పెరుగుతున్న ఆందోళనలకు దారితీశాయి. దీనిని పరిష్కరించడానికి, మీ పిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భద్రతగా, చైల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ను పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. పాలసీ బజార్ డాట్ కామ్ ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ వివేక్ జైన్, తమ పిల్లల విద్యను నిర్ధారించడానికి సరైన పెట్టుబడి ఎంపికలను కోరుకునే తల్లిదండ్రుల కోసం చైల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆయన మాట్లాడుతూ మీ పిల్లలకు ఉత్తమ విద్యను అందించడానికి పెట్టుబడి అవకాశాలను అన్వేషిస్తున్నట్లయితే, చైల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ చాలా కీలకం. ముందస్తు పెట్టుబడుల ద్వారా మీ పిల్లల ఆర్థిక భద్రత కోసం ప్రణాళిక వేయడం చాలా అవసరం, మీరు ఎంత త్వరగా పెట్టుబడి పెడితే అంత ఎక్కువ మీరు ప్రయోజనాలు పొందగలరని అన్నారు. మార్కెట్-లింక్డ్ ఆప్షన్‌ల కోసం చూస్తున్న వారి కోసం, మీరు యులిప్‌లు లేదా యూనిట్-లింక్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లను పరిగణించవచ్చు. భారతీయ మార్కెట్లలో చారిత్రకంగా 14-15% రాబడిని అందించడానికి ఈ ప్లాన్‌లు ప్రసిద్ధి చెందాయి. మీరు మీ పెట్టుబడి కోసం సమతుల్య విధానాన్ని ఇష్టపడితే, చైల్డ్ క్యాపిటల్ గ్యారెంటీ సొల్యూషన్‌లను కూడా ఎంచుకోవచ్చు. మీరు లేనప్పుడు కూడా మీ పిల్లలకు ఆర్థిక భద్రతను అందించడానికి ఈ ప్లాన్‌లు వార్షిక ప్రీమియం కంటే 10 రెట్లు ఎక్కువ లైఫ్ కవర్‌తో వస్తాయి.

# సర్వే ల్యాండ్ రికార్డ్స్‌లో అసిస్టెంట్ డైరెక్టర్ల పోస్టుల లొల్లి

### -పదోన్నతిని కల్పించకుండానే పేరుకుమాత్రమే జిల్లా ఏ.డి. పోస్టులు -జిల్లాలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్న నేటికి జిల్లా కేంద్రాల్లో పూర్తిస్థాయి ఏ.డి.పోస్టులు కరువు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.ప్రభుత్వం 2016లో అక్టోబరు,11న తెలంగాణ రాష్ట్రాన్ని ముచ్చటగా 33 జిల్లాలుగా విభజించి,అన్ని జిల్లా హెడ్ క్వార్టర్లకు జిల్లా కలెక్టరేట్‌లకు శ్రీకారంచుట్టింది. అంతేగాక ప్రతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఓ జిల్లా కలెక్టర్,ఓ అదనపు కలెక్టర్‌లనుకూడ నియమించింది. జిల్లా కలెక్టరేట్‌కు అనుసంధానంగా జిల్లా పరిపాలనలో అన్ని రకాల భూములకు సంబంధించిన విషయాల్లో సర్వే ల్యాండ్ రికార్డ్సు ఎంతో కీలక పాత్రను పోషిస్తుంది. జిల్లాలో ఎంతో కీలక పాత్రను పోషిస్తున్న జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయంకు అప్పట్లో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ పోస్టును భర్తీ చేసేందుకుగాను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాల్లో ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న వారినే,జిల్లాలకు ఇన్‌ఛార్జీ అసిస్టెంట్ డైరెక్టర్లుగా అఘమేఘాలమీద అప్పటి ప్రభుత్వం తగిన ఆదేశాలు జారీ చేసింది. నాటి ఇన్‌స్పెక్టర్లే తాత్కలికంగా జిల్లాల్లో అసిస్టెంట్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్నారు. ఏ ప్రభుత్వం అయిన ఓ అధికారికి పదోన్నతి కల్పించేటప్పుడు,వారికి లిఖిత పూర్వకంగా పదోన్నతి కల్పిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేయాలి. కొత్త జిల్లాలు ఏర్పడి ఏడు ఏళ్ళు అవుతున్నా నేటికి వారికి పూర్తిస్థాయిలో అసిస్టెంట్ డైరెక్టర్ పదోన్నతికి సంబంధించిన ఆదేశాలకు నోచుకోలేకపోతున్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఏవరివారే సర్వే ల్యాండ్ రికార్డ్స్ జిల్లా సర్వే అధికారులుగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో పేర్ల బోర్డులను పెట్టుకుంటున్నారు. గతంలో హైదరాబాద్ జిల్లాకు డిప్యూటీ డైరెక్టర్ పోస్టు ఉండేది. ప్రస్తుతం ఈ పోస్టును నారాయణగూడలోని ల్యాండ్ సర్వే సెటిల్‌మెంట్ కమీషనర్ కార్యాలయానికి తరలించారు. రాష్ట్ర రాజధాని జిల్లా అయిన హైదరాబాద్ జిల్లాకు డిప్యూటీ డైరెక్టర్ పోస్టు ఎంతో అవసరం ఉన్నప్పటికి,అట్టి పోస్టునుకూడ బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ కమీషనర్ కార్యాలయానికి తరలించడం ఎంతవరకు సమంజసమనే విమర్శలు సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఉద్యోగులు వాపోతున్నారు. ల్యాండ్ సర్వే రికార్డ్స్‌లో నెలకున్న తీవ్ర అయోమయంకు అడ్డుకట్ట వేసేందుకు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చొరవ తీసుకుని,ఉమ్మడి జిల్లాల్లో ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తూ ఇన్‌ఛార్జీ అసిస్టెంట్ డైరెక్టర్లుగా కొత్త జిల్లాల్లోని కలెక్టరేట్‌లలో విధులు నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్లకు పూర్తి స్థాయిలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతులు కల్పించి,వారిని ఆదుకోవల్సిన బాధ్యత నూతన కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి నిర్ణయం తీసుకుని,ఇన్‌ఛార్జీ అసిస్టెంట్ డైరెక్టర్లకు తగిన న్యాయం చేస్తోందో లేదో ఏదురుచూడవల్సిందే.!

## మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ ట్రస్ట్ ఆర్థికసహాయం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 26): కడ్తాల్ మండలం సాలార్‌పూర్ గ్రామానికి చెందిన వడ్ల ఆచారి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మంగళవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఈమేరకు గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సాలార్‌పూర్ గ్రామానికి చేరుకొని ఆచారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త







హయత్ నగర్ మేజర్ న్యూస్:నాగోల్ డివిజన్ పరిధిలోని జైపురి కాలనీ ఎగ్గె మల్లేశం గార్డెన్లో పల్లె మహేశ్ గౌడ్, ఎగ్గె బిక్షపతి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడి పూజ నిర్వహించారు. ఈ వేడుకలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## దున్నేవానికే భూమి నినాదంతో సీపీఐ పోరాటం

### -సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య
### -ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 26) ః దున్నేవానికే భూమి అనే నినాదంతో సీపీఐ పార్టీ పేదల కోసం ఎన్నో పోరాటాలు చేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో మంగళవారం నియోజకవర్గం ఇంచార్జీ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి ఆధ్యక్షతన ఘనంగా నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... దోపిడి నుంచి శ్రామికవర్గం విముక్తి పొందే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావించిందని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటూ రైతులు, పేద బడుగు, బలహీన వర్గాలు, మహిళల కోసం పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐదని, దున్నేవానికే భూమి నినాదంతో తెలంగాణ సాయుధ పోరాటం చేసి 10లక్షల ఎకరాలను పేదలకు పంచిందన్నారు. చట్టసభల్లో సీట్లు ఓట్లు ఉన్నా లేకపోయిన శ్రామిక జనావళి కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. గత పాలకులు పేదలపైన అనేక రకాల పన్నులు వేసి ఇబ్బందులకు గురి చేసి అటు దేశాన్ని ఇటు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, అధిక ధరలు, నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు పెంచి నిరుపేదల బతుకులు ఆగం చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాదం పోవాలి సామ్యవాదం రావాలని భారత కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు వచ్చే వరకు ఎర్రజెండా అండదండలుగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం.ప్రభులింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బి.సుభాన్‌రెడ్డి, జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బీకేఎంయు జిల్లా అధ్యక్షులు విజయమ్మ, మీనాక్షి, యాదమ్మ, అంజిరెడ్డి, కృష్ణచారి, యాదగిరి తదితరులు ఉన్నారు.

## బహదూర్ పురా నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పులిపాటి రాజేష్ కుమార్ మెమోరాండం



చార్మినార్, మేజర్ న్యూస్:బహదూర్ వురా నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆ నియోజకవర్గ కాంగ్రెస్ కంటెస్టేడ్ అభ్యర్థి వులిపాటి రాజేష్ కుమార్ మెమోరాండం అందజేశారు. మంగళవారంనాడు గాంధీభవన్ లో హైదరాబాద్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న బహదూర్ వురా కాంగ్రెస్ కంటెస్టేడ్ అభ్యర్థి వులిపాటి రాజేష్ కుమార్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, ఎన్నికల్లో ప్రజల నుంచి వచ్చిన స్పందన, అక్కడ పార్టీ పరంగా చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలతోపాటు సమీప భవిష్యత్తులో పార్టీ పరంగా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కు వివరించడంతోపాటు వివిధ అంశాలతో కూడిన మెమోరాండంను కూడా సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు వులిపాటి రాజేష్ కుమార్ శాలువ కప్పి సన్మానించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మున్ముందు చేపట్టబోయే అన్ని అభివృాఎద్ధి కార్యక్రమంలో పార్టీ కంటెస్టేడ్ అభ్యర్థుల పాత్రా ఎలావుండాలో వివరించారు. 28 నుండి మొదలు కాబోతున్న 6 గ్యారంటీల ఫారం స్వీకరణ కేంద్రాల్లో అందరూ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని ఆదేశించారు. ఈ సమావేశం లో హైదరాబాద్ జిల్లాలో కాంగ్రెస్ తరవున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులంతా పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్టు

### -250 గ్రాముల గంజాయి స్వాధీనం -స్కూటి సీజ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అరుందతి నగర్ వద్ద నలుగురు వ్యక్తులు గంజాయి విక్రయిస్తుండగా ఎస్సై అనిల్‌రెడ్డి తమ సిబ్బందితో అరెస్టు చేశారు. వీరిలో సాకేత్‌కు చెందిన జొమాటో డెలివరి బాయ్ సంఘం విజయ్(27), నాగారం బండ్లగూడకు చెందిన గిడ్ల పవన్‌కుమార్(42), బవాని నగర్‌కు చెందిన కుంచం ప్రశాంత్(23), అంబేద్కర్‌నగర్‌కు చెందిన కె అరుణ్ కుమార్(30)లు ఉన్నారు. వీరి నుంచి 250గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, టిఎస్ 08 హెచ్‌ఎఫ్ 0181 స్కూటీని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ధ్యానజగత్ సాకారానికి ఐకమత్యంతో ముందుకు సాగాలి

### - పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కార్పోలు విజయభాస్కర్‌రెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 26): 2030 నాటికల్లా ధ్యాన జగత్ కల సాకారం అయ్యేలా ధ్యానులు ఐకమత్యంతో ఉండి పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ మూవ్‌మెంట్‌ను ముందుకు తీసుకెళ్లాలని హైదరాబాద్ పిరమిడ్ స్పిర్చువల్ ట్రస్ట్ చైర్మన్ కార్పోలు విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులో కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామ శివారులోని కైలాసపురి షిరిడి క్షేత్రం వలే విరాజిల్లుతుందని గతంలో పత్రీజీ చెప్పేవారని ఆయన గుర్తుచేశారు. పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కడ్తాల్ మహేశ్వర పిరమిడ్‌లో గత 11 రోజుల నుండి జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం వేడుకలు మంగళవారం 6వ రోజుకు చేరుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది ధ్యానులు హాజరై పత్రీజీ శక్తి స్థల్ కు ధ్యానంతో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి 8 వరకు నిర్వహిస్తున్న ప్రాతఃకాల ధ్యానానికి వేల మంది పిరమిడ్ మాస్టర్లు హాజరవ్వడంతో పాటు ధ్యాన మహా యాగంలో దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దత్త పౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా పిరమిడ్ లో 9 నుంచి 12 గంటల వరకు సామూహిక ధ్యానం నిర్వహించారు.

## నమస్తే వరల్డ్ బ్రాండ్‌ను టాయ్స్‌ను మార్కెట్ లోవిడుదల చేసిన మంచు మనోజ్, భూమా మౌనిక మంచు



సోమాజిగూడ/మేజర్ న్యూస్:మంచు మనోజ్, భూమా మౌనిక మంచు నమస్తే వరల్డ్ బ్రాండ్ తో చిన్నారుల బొమ్మలు కార్టూన్, యానిమేషన్ రూపంలో తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్ థియేటర్ లో నమస్తే వరల్డ్ బ్రాండ్ టాయ్స్ పాప్ అప్ స్టోర్ నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నమస్తే వరల్డ్ సీఈవో భూమా మౌనిక మంచు మాట్లాడుతూ.. పిల్లల కోసం వచ్చిన ఆలోచన నమస్తే వరల్డ్ తో ముందుకు వచ్చింది... దినికి పూర్తి సహకారం అందించిన నా భర్త మంచు మనోజ్ అందించిన స్పూర్తితోనే ముందుకు వేళ్ళానని... నమస్తే వరల్డ్ సీఈవో భూమ మౌనిక తెలిపారు. భారతీయ హస్తకళ నైపుణ్యం, మహిళా సాధికారత మరియు స్కిల్ డెవలప్మేంట్ తో నమస్తే వరల్డ్ ద్వారా ఉపాది కల్పించి.. దేశ ప్రతిభను ప్రపంచ స్థాయికి తీసుకువేళ్తామని భూమా మౌనిక మంచి స్పష్టం చేశారు. ఈ నమస్తే వరల్డ్ స్టార్టప్ కు సహకరించిన రిలైన్స్ సంస్థకు ప్రత్యేక దన్యావాదలు తెలిపారు. నమస్తే వరల్డ్ పూర్తి స్థాయిలో కృషి చేసిన అందరికి అభివాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐవో మంచు మనోజ్ మాట్లాడుతూ.. మన ఇప్పటి వరకు విదేశాలకు చెందిన కల్చర్ ను అలవాటు చేసుకున్నామని.. ఇప్పుడు ఇండియన్ కల్చర్ ను ప్రమోట్ చేసేందుకు తనవంతుగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మన దేశంలో గొప్ప సంస్కృతి ఉందని.. ఒక్కో కథ ఉందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు, కళలను వెలికి తీసేందుకు ఇది చక్కటి ఫ్లాట్ ఫాంగా నిలుస్తుందన్నారు. తనకు చిన్నప్పటి నుండి బొమ్మలు వేయడం అలవాటైందని.. ఇద్దరం కలిసి నమస్తే వరల్డ్ బ్రాండ్ పేరుతో ముందుకు వస్తున్నామన్నారు. సినిమాల్లో ఆదరించినట్లుగానే... ఈ కొత్త బిజినెస్ లో ఆదరించాలని కోరారు. మా వెంచర్ మరింత ప్రాముఖ్యతను పొందిందని... నమస్తే వరల్డ్ ఆవిష్కరణలకు సజీవ చిహ్నమైన తమ కొడుకు ధైరవ్ మూల కారణమని ఆయన తెలిపారు. అతని ప్రత్యేక దృక్పథం ప్రతి బిడ్డలోని వ్యక్తిత్వం మరియు సామర్థ్యాన్ని గౌరవించే మరియు పెంపొందించే బొమ్మలను రూపొందించాలనే మా సంకల్పాన్ని బలపరుస్తుందని మనోజ్ తేలియజేశారు. నమస్తే బ్రాండ్ టాయ్స్ దేశంలోని అన్ని జియో ఔట్ లెట్స్ లో లభిస్తున్నాయని.. రిలయన్స్ తో పాటు అన్ని షోరూంలలో అందుబాటులో ఉంచామన్నారు. రిలయన్స్ బ్రాండ్స్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు మంచు మనోజ్ ధంపతులు. ముంబైలోని జియో గార్డెన్స్‌లోని హామ్లీస్ వండర్‌ల్యాండ్‌లో మన బొమ్మల ప్రదర్శించడం చాలా సంతోషంగా ఉందని... మన భారతీయ-సృష్టించిన బొమ్మలను ప్రపంచ స్థాయికి ఎదగడంలో కీలకమైయ్యిందని మనోజ్ తెలిపారు.క్రిస్మస్ సందర్భంగా తన అభిమానులకు అద్భుతమైన అవకాశం ఇచ్చారు. చిన్నారులు బొమ్మలు గీసి తమకు పంపిస్తే.. బొమ్మలుగా మార్చి మార్కెట్ లో ఉంచుతాం.. మంచు మనోజ్ తెలిపారు. సృజనాత్మకతతో బొమ్మలు తయారు చేసిన తమ వెబ్ సైట్ కు పంపిస్తే.. వాటిని బొమ్మలు, యానిమేషన్, గేమింగ్ లో ఉంచి వాటికి ప్రాచుర్యం తీసుకువస్తామన్నారు. తనకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టులకు ఆరు గ్యారంటీలు అమలు చేయాలి : టీయుడబ్ల్యూ జే

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజ్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం మల్లాపూర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశనికి ముఖ్యఅతిథిగా యు జె రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోతె వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో మెజారిటీ కార్యవర్గ సభ్యుల ఆమోదం మేరకు జర్నలిస్టుల సంక్షేమంతో పాటు, యూనియన్ ను సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు, జిల్లాలోని జర్నలిస్టులందరికీ వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పలు తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జి బాలరాజ్ గౌడ్, కార్యదర్శి డి. వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూజర్నలిస్టులు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చేందుకు వెంటనే కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని జర్నలిస్టులందరికీ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నియోజకవర్గాల వారీగా త్వరలోనే శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని



జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించే మార్గాలపై చర్చించడంతో పాటు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నీ కె.వి రంగారెడ్డి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ముందుకు సాగాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ హాకీ స్టేడియంలో కంట్రీక్లబ్ ఆసియా బిగ్గెస్ట్ న్యూ ఇయర్ బాష్ డిసెంబర్ 31న




హైదరాబాద్, మేజర్ న్యూస్; కంట్రీ క్లబ్ హాస్పిటాలిటీ అండ్ హాలిడేస్ సీఎండీ వై. రాజీవ్ రెడ్డితో కలిసి టాలీవుడ్ ప్లే బ్యాక్ సింగర్‌లు గాయత్రీ వేదాంతం, వినీల్ లు మంగళవారం నాడు కంట్రీక్లబ్ ఆసియా బిగ్గెస్ట్ న్యూ ఇయర్ బాష్ 2024 వేడుకల 16వ ఎడిషన్‌ను ప్రకటించారు. డిసెంబర్ 31వ తేదీన వార్ ఆఫ ది డీజే థీమ్‌తో బేగంపేటలోని రసూల్‌పురాలోని పోలీస్ హాకీ స్టేడియంలో సాయంత్రం 7 గంటల నుంచి జరగనుందని సీఎండీ వై. రాజీవ్ రెడ్డి తెలిపారు. ఇక్కడి బేగంపేట కంట్రీక్లబ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఈ వేడుక పోస్టర్ ను ఆవిష్కరించారు. ఫ్రీ ఈవెంట్ గా నేపథ్యగాయకులు గాయత్రీ వేదాంతం, వినీల్ లు పలు పాటలను ఆలపించగా, ప్రముఖ డాన్సర్ డాన్స్ తన డాన్స్ ఫర్ఫామెన్స్ చేశారు.అనంతరం కంట్రీ క్లబ్ హాస్పిటాలిటీ అండ్ హాలీడేస్ సి.యం.డి వై.రాజీవ్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సినీ తారలతో నృత్య ప్రదర్శనలు, ప్లే బ్యాక్ సింగర్లు, అంతర్జాతీయ డ్రా ల బృందంతో సంగీత హోరుతో యువతను హుషారెక్కించనన్నారు. ప్రతి నగరంలో మెంబర్స్ తో పాటు గెస్ట్ మెంబర్స్ కూడా 5 నుండి 15 వేల వేల మంది ఈ వేడుకలకు హాజరవుతారని వివరించారు.ఈ సందర్భంగా గాయత్రీ వేదాంతం మాట్లాడుతూ , కొత్త సంవత్సరానికి కౌంట్‌డౌన్ మొదలైందని, కొత్త సంవత్సరం.. కొత్త ఆసలు..ఆశయాలతో సాగేందుకు ఈ వేడుక జరుపుకుంటామని, ఇలాంటి సంతోషం...ఆనందాల వేడుక కంట్రి క్లబ్ 16వ ఎడిషన్ నిర్వహించడం అభినందనీయమన్నారు.

## ఇంద్రానగర్‌లో క్రిస్మస్ గిఫ్ట్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మోహన్ యాదవ్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్;

జూబ్లీహిల్స్ డివిజన్ ఇంద్రానగర్ లోజరిగిన క్రిస్మస్ గిఫ్ట్ పంపిణీ కార్యక్రమంలో ఇంద్రానగర్ వీకర్ సెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.మోహన్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శివన్న, ఎల్లమయ్య, బాబు, కొండలరావు, శంకర్ ముదిరాజ్, నాని, వీర తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఇంద్రనగర్ జనరల్ సెక్రెటరీ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో వివిధ చర్చిల పాస్టర్స్ పాల్గొన్నారు.



## అయ్యప్ప మండల పూజా కార్యక్రమంలో పాల్గొన్న జెట్టి కుసుమ కుమార్, డా. సత్యం శ్రీరంగం





కూకట్ పల్లి మేజర్ న్యూస్:కూకట్ పల్లి నియోజకవర్గం భరత్ నగర్ కాలనీ సాయి అయ్యప్ప దేవాలయంలో జరుగుతున్న మండల పూజా కార్యక్రమానికి ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి ఆహ్వానం మేరకు ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం నువ్వు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అయ్యప్ప మండల పూజలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. దేవుని నామస్మరణలోనే మనిషికి ముక్తి లభిస్తుందని, భగవంతుని ధ్యానంతో మనిషి ప్రశాంతత పొందుతాడన్నారు. హరిహర పుత్ర అయ్యప్ప స్వామి అందరిని చల్లగా చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాను ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి క్రిష్ణ, తూము మనోజ్ కుమార్ , ప్రభాకర్ రెడ్డి గురుస్వామి, నాగిరెడ్డి గురుస్వామి, రామకృష్ణ స్వామీ, నరేందర్ స్వామీ, సత్తయ్య స్వామీ, బాలు, రవీందర్ రెడ్డి, శ్రీనివాస స్వామీ, గణపతి స్వామీ మరియు పెద్ద ఎత్తున గురు స్వాములు పాల్గొన్నారు.

## బాలల కథా సంకలనాలకు కథలు పంపండి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరిస్తున్న బాల సారస్వతం బాల సాహిత్య గ్రంథాల పరంపరలో త్వరలో ప్రచురించే బాలల కథా సంకలనాల కోసం కథలు పంపాలని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో కోరారు.బాలల మూర్తిమత్వ వికాసం, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ బాంధవ్యాలు, మానవతా, నైతిక విలువలు, శాస్త్రీయ దృక్పథం, మాతృభాషా సంస్కృతుల పట్ల అభిమానం వంటి అంశాలు కథా వస్తువులుగా స్వీకరించి ఏ ఫోర్ సైజులో ఒకటిన్నర పేజీ కి మించకుండా టైప్ చేసి పంపాలి. సొంత రచన, కొత్త కథ అయి ఉండాలి. అత్యంత సరళమైన శైలిలో ప్రామాణిక భాషలో రాయాలి. జంతువుల కథలు వద్దు. ఒకరు ఒకటి కంటే ఎక్కువ కథలు పంపవచ్చు.కథపై పేరు,చిరునామా రాయవద్దు. ఉత్తమ కథలకు బహుమతులు కూడా ఉంటాయి. సొంత రచన అనే హామీ కూడా జత చేయాలి. ఇతర వివరాలకు సంప్రదించవలసిన సెల్ నెంబర్ 8885-245234. 2024 జనవరి 20 వ తేదీలోగా telanganasaraswathaparishath @gmail.com. మెయిల్ కు పంపాలని తెలిపారు.

## దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 26) ః దత్త జయంతి సందర్భంగా గణగాపూర్ దత్తత్రేయ స్వామి వారిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం గణగాపూర్‌లో దత్తజయంతి సందర్భంగా శంకర్‌పల్లికి చెందిన నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాల ఐక్యతతోనే కాలనీల అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కాలనీల అభివృాఎద్ధిలో సంక్షేమ సంఘాల సభ్యుల పాత్ర ఎంతో కీలకమని, సంక్షేమ సంఘాల ఐక్యతతోనే కాలనీల అభివృా ఎద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 – గాజుల రామారం డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన నూతన సంక్షేమ సంఘం పాలకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ లెనిన్ నగర్ కాలనీ అభివృాఎద్ధిలో తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం నూతన సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందని సత్కరించారు. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ కాలనీ నూతన అద్యక్షులు తారా సింగ్ నాయక్, జనరల్ సెక్రెటరీ రాజారెడ్డి, కమిటీ సభ్యులు రామ్ రెడ్డి, వనం సాంబరాజు, బసవరాజ్ పటేల్, రామ్, నరసయ్య, రవీందర్ రెడ్డి, శివ నాయక్, భాస్కర్ ముదిరాజ్, థౌర్య నాయక్, నాగరాజు, శ్రీను, అంజిరెడ్డి, దామోదర్, సతీష్, ఎల్లేష్, వినయ్, కిషన్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పోరాటమే సీపీఐ లక్ష్యం

### - సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి

హయత్ నగర్ మేజర్ న్యూస్:ప్రజా సమస్యల పోరాటమే సీపీఐ లక్ష్యమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీందచ్రారి అన్నారు. మంగళవారం సి.పి.ఐ పార్టీ 99 వ ఆవిర్భావ దినోత్సవాన్ని హయత్ నగర్లో మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీందచ్రారి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు ఆవిర్భించిన సి.పి.ఐ. పార్టీ, దేశ స్వాతంత్ర్యంతోపాటు బ్రిటిష్ ప్రభుత్వంలో కార్మికులు కర్షకుల హక్కుల కోసం పోరాటం చేసిందన్నారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల కోసం 99 ఏండ్లుగా కోట్లాడుతున్న ఏకైక పార్టీ సి.పి.ఐ అని వివరించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో పాటు రజాకార్ల వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు నినదించిన చరిత్ర సి.పి.ఐది అన్నారు. దున్నే వాడికే భూమి అని నినదిస్తూ వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని చెప్పారు. లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశాన్ని స్వాతంత్ర్య పోరాటంలో, ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని మతోన్మాద బీజేపీ ప్రభుత్వం ఈదేశంలోని ప్రజానికాన్ని కులాల వారీగా, మతాల వారీగా విభజించి పాలించే విధానాన్ని కొనసాగిస్తూ మధ్యతరగతి ప్రజలకు అందించాల్సిన పాలనను కార్పొరేట్ తొత్తులుగా పాలన సాగిస్తున్నారని మండి పడ్డారు. సి.పి.ఐ పార్టీ 100 వసంతాల చరిత్ర పార్టీ మతోన్మాద బీజేపీని ఈ ఎలక్షన్లో ప్రజల సహకారంతో బొంద పెడదామని పిలుపునిచ్చారు. కుల, మత రహిత సమాజం



కోసం సి.పి.ఐ.గా పోరాటాల ద్వారా భవిష్యత్తులో సోషలిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు కోసం ప్రజలను చైతన్యవంతులను తామేనని తెలిపారు. సి.పి.ఐ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు, ప్రజాసంఘాల, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎ.ఐ.వై.ఎఫ్.జిల్లా అధ్యక్షుడు పోలోజు, లక్ష్మణాచారి, ఎ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా ఉపాధ్యక్షులు సామిడి, వంశీ వర్ధన్ రెడ్డి, మండల సహయ కార్యదర్శి రమావత్ సక్రు, శ్రీదేవి, పార్టీ సీనియర్ నాయకులు సోమన్న, కార్యవర్గ సభ్యులు సరిత, అరుణ, కళ్యాణి, సుజాత, అనిత, పారిజాత సౌజన్య, శ్రీను, అరుణ్, క్రిష్ణ, నాగేష్, వినోదు, జాని, చంటి, వెంకట్, శోభన్, పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బౌద్ధనగర్ మెయిన రోడ్డు ఆనుకొని అపార్ట్‌మెంట్ పార్కింగ్ స్థలంలో అక్రమ షెట్టర్ల నిర్మాణం

## చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి, వారాసిగూడా, బౌద్ధనగర్ పరిధులలో ఎక్కడ చూసినా పరిమితులను మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేస్తే ఏ అధికారి కూడా ఫిర్యాదులను పట్టించుకోవడం లేదు అని స్థానికులు అంటున్నారు. బౌద్ధనగర్ మెయిన్ రోడ్డును ఆనుకొని పరిమితులను మించి నిర్మాణం కొనసాగిస్తూ పార్కింగ్ స్థలాన్ని షెటర్‌లు గా చేసి సుమారు 30 నుండి 20 లక్షలకు అమ్ముకొని నిర్మాణదారులు, అపార్ట్‌మెంట్ నిర్మించిన బిల్డర్లు. వీరికి తోడు చోటామోటా స్థానిక నాయకులు కొంత మంది టౌన్ ప్లానింగ్ అధికారులు. ఎవరన్నా స్థానికులు నిర్మాణదారులను అడిగితే మేము సెట్ బ్యాక్ తీసుకున్నామని అందుకే షటర్‌లు నిర్మించుకున్నామని చెప్పడం విశేషం. అసలు రెసిడెన్సీ పరిమితులను తీసుకోని అపార్ట్‌మెంట్‌లకు ఎట్లాగ అనుమతులు ఇస్తున్నారని స్థానికులు అధికారులను అడుగుతున్నారు. చిన్న చిన్న నిర్మాణాలపైనే అధికారుల పెత్తనం చూపిస్తున్నారని స్థానికులు చెపుతున్నారు. ముడుపులు ముట్టినందుకే అనధికారంగా నిర్మిస్తున్న షెటర్లపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ప్రజావాణిలో, నిర్మాణ దారులపైన, నిర్మించిన బిల్డర్లపైనా స్థానికులకు త్వరలోనే ఫిర్యాదులు చేయనున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అనధికారికంగా నిర్మిస్తున్న షెటర్లపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### మంత్రి సీతక్కను కలిసి ఏకలవ్య విగ్రహావిష్కరణలో

### పాల్గొనాలంటూ ఆహ్వాన పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ నేతలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనె31వ తేదిన ప్రతిష్టించే ఏకలవ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలంటూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కాను కాంగ్రెస్ పార్టీకి చెందిన కురకుల కృష్ణ,బుద్దా సత్యనారాయణ,రఘు శ్రీనివాస్,రాము,భాస్కర్‌లుకల్సి ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి సీతక్కానుకల్సి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.



### రూ.15లక్షల నిషేధిత చైనా మాంజాను పట్టుకున్న

# సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకమీషనర్స్ టాస్క్‌ఫోర్స్,సెంట్రల్ జోన్ టీమ్‌లు సంయుక్తంగా సుమారు రూ.15లక్షల విలువైన నిషేధిత చైనా మాంజాను పట్టుకుని,ఓ నిందితుడిని మంగళవారం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను డి.సి.పి. శ్రీబాలా దేవి తెలిపిన వివరాల ప్రకారం.....రాజస్తాన్‌కు చెందిన భగవాన్‌దాస్ బజాజ్ అతని బ్రదర్ వేణుగోపాల్ బజాజ్‌లు గత కొన్ని ఏళ్ళక్రితం నగరానికి వలసగావచ్చి,గుల్జర్‌హౌజ్‌లోని కాళి కమాన్‌లోని బజాజ్ పతంగ్ మహల్‌వద్ద పతంగ్,మాజా,దారాలు,చరఖ్‌ల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. నైలన్ మాంజాను పతంగ్‌లను ఏగురవేసేందుకు ఉపయోగించకూడదు. అయితే సంక్రాంతి పండుగ రాకతో మాంజాలకు వీపరీతమైన డిమాండ్ ఏర్పడడంతో, నిషేధిత చైనా మాంజాను అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం రావడంతో, తమ పోలీసులు పతంగ్ దుకాణంలోకి దాడిచేసి, దుకాణం యాజమానిని అదుపులోకి తీసుకుని,అతనినుంచి రూ.15లక్షల విలువైన నిషేధిత చైనా మాంజాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. శ్రీబాల దేవి తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బి. రాజు నాయక్,ఎస్.ఐ.లు సిహెచ్. నవీన్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి



కర్మంఘాట్, మేజర్ న్యూస్:ఎల్.బి.నగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల సమయంలో భారాస పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విజయం కోసం అహర్నిశలు కృాఎషి చేసిన ఎమ్మెల్సీలకు, మాజీ కార్పొరేటర్లకు ,సీనియర్ నాయకులకు,ఉద్యమకారులకు,పలు విభాగాల చైర్మన్లకు,ధర్మకర్తలకు,డివిజన్ తాజా మరియు మాజీ అధ్యక్షులకు,మహిళా అధ్యక్షు రాళ్లకు, నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు,యువతకు,పలు కాలనీల అధ్యక్ష,కార్యవర్గ సభ్యులకు, తదిత రులకు హస్తినపురం డివిజన్ పరిధిలోని జీ.ఎస్.ఆర్.గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన కృా ఎతజ్ఞత సభను డివిజన్ పరిధిలోని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని హస్తినాపురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యం చారి కోరారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ :ఐఎస్ సదన్ డివిజన్ చింతల్ బస్తే లోని యేసు మహిమా మందిరం చర్చిలో ఘనంగా పాస్టర్ జకారియా ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.క్రిస్మస్ వేడుకల్లో ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.పాస్టర్ జకారియా చేతుల మీదుగా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన క్రిస్మస్ బహుమతులను దాదావు 500 మందికి పంపిణీ చేశారు.శ్వేత మధుకర్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పోస్టర్ జకారియా క్రైస్తవ సోదరులు సోదరీమణులు ప్రత్యేక ప్రార్ధనలు చేయించుకున్నారు. పోస్టర్ జకారియా మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవ మరియు తెలంగాణ ప్రజలకి అందరికీ కరుణ,శాంతి, ప్రేమ, కలగాలని ఆ ప్రభువుని కోరుకున్నట్టు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యేసు మహిమా మందిరం చర్చి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.